

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com



అభివృద్ధి.. సంక్షేమంతో సుభిక్షంగా తెలంగాణ

- కాంగ్రెస్ చేతిలోకి పోతే దరిద్ర్యం తప్పదు
- 24గంటల కరెంటు కావాలా? కాంగ్రెస్ ఇచ్చే 3గంటలుకావాలా..
- జీవన్‌రెడ్డికి ప్రెస్‌మీట్లు తప్ప అభివృద్ధి ఆలోచనుండదు..
- ప్రాజెక్టులు, కాల్వలతో జగిత్యాల, వేములవాడను సస్యశ్యామం చేశాం..
- మూలవాగు వెంబడి మంచి కాటేజీలు నిర్మిస్తాం..
- ప్రజాస్వామ్య పరిణితితో ఆలోచించి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- జగిత్యాల, వేములవాడ ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జగిత్యాల / వేములవాడ

ఒకవైపు అభివృద్ధి.. మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని సుభిక్షంగా చేసుకున్నాం. పదేండ్లపాటు అభివృద్ధికి బలమైన పునాదులు వేసుకుని మరీ అంచెలంచెలుగా వృద్ధిసాధించి దేశంలోనే నెంబర్‌వన్‌స్థానానికి ఎదిగాం. ఈ అభివృద్ధి వద్దని, ఇందిరమ్మ రాజ్యం తెస్తామని కాంగ్రెస్‌వాళ్లు అంటున్నారు. ఆ రాజ్యంలో ఆకలికేకలు, నిర్బంధాలు, అరెస్టులే చూశాం. ఆ రాజ్యమే బాగుంటే ఎన్టీఆర్ పార్టీ ఎందుకు పెడుతాడు.. రెండురూపాయలకే కిలో బియ్యం ఇచ్చే పథకమే ఎందుకు తెస్తాడు. ఆ దరిద్రపు రాజ్యాన్ని కొని తెచ్చుకుందామా? లేక అన్నివర్గాలనూ అక్కునచేర్చుకుని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చుకుందామా?' ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల, వేములవాడ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన తమ పార్టీ అభ్యర్థుల

మిగతా 2 లో...

కుల మతాలకు అతీతంగా

అభివృద్ధి చేశా..

- ఇకపై వారానికి రెండు రోజులు నియోజకవర్గ ప్రజలకు సమయం కేటాయిస్తా..
- జనవరిలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తాం
- రోడ్ షోలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ - గంభీరావుపేట/ ఎల్లారెడ్డిపేట/ వీర్నపల్లి :

నియోజవర్గాన్ని కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేశానని, ఇకపై నియోజకవర్గ ప్రజలకు వారానికి రెండు రోజుల సమయం కేటాయిస్తానని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గంలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జనవరి నెలలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులున్న అందరికీ సన్న బియ్యం ఇస్తామన్నారు. రాబోవు కాలంలో మరిన్ని కేజీ టు పీజీ విద్యాసంస్థలను నెలకొల్పుతామని, డబుల్ బెడ్రూం

మిగతా 2లో...





ప్రవాసుల వైపు.. పార్టీల చూపు

- గల్ఫ్ ఓట్లపై నేతల ఆశలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లో ప్రభావం
- స్వరాష్ట్రంలోనూ తీరని కష్టాలు.. అమలుకాని ఎన్నారై పాలసీ

గల్ఫ్ ఓటర్లు	: దాదాపు1.20 లక్షలు
గల్ఫ్ వెళ్లిన వారి కుటుంబ సభ్యుల ఓట్లు	: దాదాపు 5 లక్షలు
నాలుగున్నర ఏళ్లలో కొత్తగా గల్ఫ్ వెళ్లినవారు	: 27615
నాలుగున్నర ఏళ్లలో గల్ఫ్ దేశాల్లో మరణించినవారు	: 792
ప్రభావిత నియోజకవర్గాలు	: సిరిసిల్ల, వేములవాడ, కోరుట్ల, జగిత్యాల,ధర్మపురి, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి.

నవతెలంగాణ - సిరిసిల్ల

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలకు విజయం సాధించడం ప్రతిష్టాత్మకంగా మారింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బరిలో నిలిచిన అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించే శక్తి గల్ఫ్ దేశాల్లోని ప్రవాసులకు ఉంది. పొట్ట చేత పట్టుకుని ఉన్న ఊరిని కన్నవారిని కట్టుకున్న భార్యా పిల్లలను విడిచి వేల మైళ్ల దూరం వెళ్లి ఎడారి దేశాల్లో శ్రమిస్తున్న వలస జీవులు వారి కుటుంబ సభ్యుల ఓట్లు ప్రస్తుత ఎన్నికల్లో ఎంతో కీలకమయ్యాయి. గల్ఫ్ దేశాల్లోని వలస జీవులను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని పార్టీల నేతలు ఆరాటపడుతున్నారు.

ఎనిమిది నియోజకవర్గాల్లో ప్రభావం

గల్ఫ్ దేశాలైన దుబాయ్, మస్కట్, బెహరాన్, సౌదీ అరేబియా, కత్తర్ కువైట్ దేశాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందినవారు సుమారు 1.20లక్షల మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుత ఎన్నికల్లో ఓటర్లు కాగా వారి కుటుంబ సభ్యులు ఆత్మీయులు మరో ఐదు లక్షల మంది ఉంటారు. ఈ లెక్కన గల్ఫ్ దేశాలకు చెందిన వలస జీవులు వారి కుటుంబ సభ్యులు ఎన్నికల్లో ప్రభావ శక్తిగా ఉన్నారు. సిరిసిల్ల, వేములవాడ, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాల్లో గల్ఫ్ వలస జీవులు అధికంగా ఉన్నారు.

హైదరాబాద్ శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం గణాంకాల ప్రకారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 2019లో 7544మంది గల్ఫ్‌లోని దేశాలకు వెళ్లగా, 2020లో 7123మంది, 2021లో 4930 మంది, 2022లో 4176మంది, 2023లో నవంబర్

మిగతా 2లో...

అభివృద్ధి.. సంక్షేమంతో సుభిక్షంగా తెలంగాణ

▸ మొదటిపేజీ తరువాయి

ప్రజాశీర్వాద సభల్లో ప్రసంగించారు. ఖానాపూర్ సభలో మాట్లాడిన అనంతరం ఆదివారం జగిత్యాల, వేములవాడ సభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణ తెచ్చిన పేరే తనకు పెద్ద పదవి అని, ప్రజలు పదేండ్లుగా సీఎంగా తనను ఆశీర్వదించారని ఆ రుణాన్ని శక్తిమేర తీర్చుకు న్నానని అన్నారు. కేసీఆర్‌కిట్, న్యూట్రిషన్‌కిట్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు ఇలా అనేక సంక్షేమాలతో సుభిక్ష తెలంగాణగా మార్చుకున్నామని వివరించారు. ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు వాళ్ల వెనుక ఉన్న పార్టీల చరిత్రను చూసి అభివద్ధికి పట్టం కట్టాలని, అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజాసామ్య పరిణితితో ఓట్లు వేస్తారని, అక్కడా అలాంటి వాతావరణమే రావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో జగిత్యాల, సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాలు కల్లోలితంగా ఉండేవని, ఎంతో మందిని పొట్టనబెట్టుకున్నారని అన్నారు. ఎప్పుడో కాలం చెల్లించిన ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు.. అసలు ఆ రాజ్యంలో కరువు కాటకాలే తప్ప జనాలకు ఒరిగిందేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ రాజ్యమే బాగుంటే ఎన్టీఆర్ పార్టీ ఎందుకు పెట్టారని వివరించారు. రైతుబంద్ వేస్ట్ అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయానికి 3గంటల విద్యుత్ చాలని అంటున్న రేవంత్‌రెడ్డికి.. ఎద్దు ఎవుసం తెలుసా? అని ప్రశ్నించారు. వాళ్ల మాటలు నమ్మి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తే రైతుల మెడకు ఉరి ఖాయమని అన్నారు. జగిత్యాల, వేములవాడ సభల్లో పలు అభివృద్ధి పనులకు వాగ్దానాలు చేశారు. జగిత్యాలలో సుమారు 4వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, వచ్చే తమ ప్రభుత్వంలో అల్లీపూర్ మండలం సహా జగిత్యాలలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను తీసుకొస్తామని మాట ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రెస్ మీట్ లు పెట్టి తనను తిట్టడమే పనిగా పెట్టుకుంటాడని, ఈ ప్రాంత అభివృద్ధిని అటకెక్కిస్తారని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోనూ సుమారు 5వేల కోట్ల అభివృద్ధి పనులు చేశామని, ఈ ప్రాంతానికి తనకు మంచి అనుబంధం ఉందని చెప్పుకొచ్చారు. ఈ రాజన్న ఆలయంలోనే తన పెండ్లి జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడి ఎమ్మెల్యే రమేష్‌బాబు నిజాయితీపరుడని, అయినా ఆయనపై కోర్టులో ఉన్న దిక్కుమాలిన కేసు మూలంగా ఆయన స్థానంలో విద్యావంతుడు లక్ష్మీనర్సింహారావుకు అవకాశం ఇచ్చామని తెలిపారు. ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సభలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేశా..

▸ మొదటిపేజీ తరువాయి

ఇండ్లు అందరికీ వచ్చేలా కృషి చేస్తామన్నారు. వేసవి కాలంలో ఎగువ మానేరు మత్తడి దుంకించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, ఎగువ మానేరుని పర్యాటక కేంద్రంగా మార్చుతానని తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రం నుండి లింగన్నపేట మానేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జిని మంజూరి చేశామని, పనులు కూడా మొదలయ్యాయని, నర్మాల ఎగువ మానేరు దగ్గర కూడా రెండు హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్డు వెడల్పులో నష్టపోతున్న యజమానులకు తప్పకుండా ఆదుకుంటామన్నారు. మండల కేంద్రంలో నాలుగు లైన్ల రహదారి కోసం రూ.30కోట్లు మంజూరు చేశామని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్లు అందరికీ వచ్చేలా కృషి చేస్తానన్నారు. వీర్నపల్లి మండలం కేంద్రంలో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని, అన్ని హంగులలతో పాఠశాల భవనాలు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. అన్ని గ్రామాలలో ఇలాంటి పాఠశాల భవనలు నిర్మిస్తామని, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం, అంబెడ్కర్ భవనాలు, ఎత్తిపోతల పథకం ద్వారా రాయిని చెరువు, హన్మజి చెరువు సాగు నీరుతో అన్ని గొలుసు కట్టు చెరువులను నింపి సాగు నీరు అందిస్తానన్నారు. వెంకట్ రాయిని చెరువులో భుములు కోల్పోతున్న దళితలకు భూములకు పరిహారాన్ని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అందిస్తానని, పోడు రైతులకు హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రోడ్ షోను నిర్వహించగా ప్రజలు కేటీఆర్‌కు గదను బహూకరించారు. ఈ కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అందరం కలిసి సాధించుకున్నామని, దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు ఇచ్చి ఆదుకుంటున్నామన్నారు. అంతేకాకుండా మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేశానని, కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలను నిర్మించానని గుర్తుచేశారు. ఈసారి నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణాలను నిర్మించి మంచి విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. మండల కేంద్రంలో యువత కోసం రూ.40లక్షలతో స్కిల్ డెవలప్మెంట్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పరిపాలనలో మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మునిగే ఎల్లయ్య అనే రైతు ఎరువుల కోసం క్యూలో నిలబడి చనిపోయిన ఘటనను గుర్తుచేస్తూ మరోసారి రైతులు ఎరువులు, కరెంటు కోసం గోసపడే రోజులు రావొద్దన్నారు. ఓట్లకోసం బీజేపీ ఇచ్చే వాగ్దానాలను ప్రజలు నమ్మొద్దని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. రోడ్ షోలో ప్రచార రథంపై కేటీఆర్ నృత్యాలు చేస్తూ అందరిలో జోష్ పెంచారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు చీటీ లక్ష్మణరావు, ఎంపీపీ పిల్లి రేణుక, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ప్రవాసుల వైపు.. పార్టీల చూపు

▸ మొదటిపేజీ తరువాయి

నాటి వరకు 3842మంది గల్ఫ్ దేశాలకు వెళ్లారు. ఎన్నికల సమయంలో వారు ఓటు హక్కు వినియోగించుకోకపోయినా కుటుంబ సభ్యులకు ఏ పార్టీకి ఏ గుర్తుకు ఓటు వేయాలో స్పష్టంగా ఫోన్‌లో చెబుతారు. గల్ఫ్‌లోని వలస జీవులు కుటుంబ సభ్యులకు ఎన్నికల్లో వ్యవహరించే తీరుపై సంకేతాలు ఇవ్వడం ఈ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనుంది.

స్వరాష్ట్రంలోనూ తీరని కష్టాలు

తెలంగాణ రాష్ట్రం వచ్చిన గల్ఫ్ కార్మికుల కష్టాలు తీరలేదు. నిజానికి చదువు రానివారు అక్కడి భాష తెలియని వారు గల్ఫ్ దేశాలకు వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారు. గల్ఫ్ ఏజెంట్ల మాయమాటలతో వివిధ దేశాలకు వెళ్తున్న కార్మికులు అక్కడ ఏజెంట్ చెప్పినట్లు ఏ ఒక్కటి లేక నానా కష్టాలు పడుతున్నారు. అప్పులు చేసి వెళ్లి ఇంటికి వచ్చేందుకు భయపడుతూ వేతనాలు సరిగా రాక కష్టాలకు ఎదురుచూస్తున్నారు. అనేక కారణాలతో ఏటా గల్ఫ్ దేశాల్లో 300మంది జిల్లా వాసులు మరణిస్తున్నారు. 792మంది గల్ఫ్ దేశాల్లో చనిపోగా ఈ ఏడాదిలో ఇప్పటివరకు 214మంది ప్రాణాలు కోల్పోయారు. అటువంటి పరిస్థితుల్లో మృతదేహం స్వగ్రామంలోని ఇల్లు చేరడం కష్టంగా ఉంది. కోట్లాది రూపాయల విదేశీ మరక ద్రవ్యాన్ని దేశానికి అర్జించి పెడుతున్న గల్ఫ్ వలస జీవులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వంలో ఎన్నారై విభాగం ఉన్నా దానికి బడ్జెట్ లేక కార్యక్రమాలు ఏమి చేయడం లేదు. దీంతో గల్ఫ్ కార్మికులు నిత్యం కష్టాలను అనుభవిస్తున్నారు

ఏది ఎన్నారై పాలసీ..? గల్ఫ్ జీవుల దీవెనలు ఎవరికో!

గల్ఫ్ దేశాల్లోని వలస జీవులు మాత్రం తెలంగాణ ప్రవాసుల కోసం ప్రత్యేకమైన ఎన్ఆర్ఐ పాలసీని ప్రకటించాలని కోరుతున్నారు. ప్రభుత్వంలో ఎన్నారై విభాగాన్ని ఏర్పాటు చేసి కమిషనర్‌ను నియమించాలని కోరుతున్నారు. కేరళ తరహాలో ప్రత్యేక విభాగాలన్నీ ఏర్పాటు చేసి వలస జీవుల యోగక్షేమాలను సమీక్షించాలని, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అకారణంగా గల్ఫ్ జైళ్లలో మగ్గుతున్న వారిని న్యాయపరమైన సహకారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. చేతిలో డబ్బులు లేకుండా, వీసా లేకుండా కల్లివెల్లి కార్మికులకు విమాన టికెట్లు అందించాలని కోరుతున్నారు. గల్ఫ్ మోసాలను అరికట్టి నకిలీ ఏజెంట్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, రూ.100కోట్లతో బడ్జెట్ కేటాయించి, గల్ఫ్ వెళ్ళేవారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వాలని వెళ్లి వచ్చిన వారికి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్ఆర్ఐ పాలసీ ఏర్పాటు కోసం ఏ పార్టీ స్పష్టత ఇస్తే ఆ పార్టీకి మద్దతు ప్రకటిస్తామని గల్ఫ్ దేశాల్లోని తెలంగాణ ప్రవాసుల సంఘాలు స్పష్టం చేశాయి. ఈసారి ఎన్నికల్లో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పోటీ చేస్తూ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. గల్ఫ్ వలస కార్మికుల ఓట్లు ఎన్నికల్లో ఎంతో కీలకమయ్యాయి. వలస జీవుల దీవెనలు ఎవరికి ఉంటాయోనని ఆసక్తి సర్వత్రా ఉంది.

రెండు రోజుల ముందే.. ప్రచారం బంద్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

నవతెలంగాణ - సిరిసిల్ల

జిల్లాలో ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. పోలింగ్‌కు రెండు రోజుల ముందే ప్రచారం నిలిపివేయాలన్న ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి రేపు సాయంత్రం ఐదు గంటల్లోపులో శాసనసభ అభ్యర్థుల ప్రచారం ముగించనున్నారు. ఇప్పటికే సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల్లో ప్రచార సందడి దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ నెల 30న పోలింగ్ జరగనుంది.

ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు మద్యం దుకాణాలను అధికారికంగా మూసివేయనున్నారు. ఎలాంటి బహిరంగ సభలు సమావేశాలు ప్రదర్శనలు ర్యాలీలు, బృంద సమావేశాలు నిర్వహించకూడదు. రాజకీయ పార్టీలు ఎన్నికల గుర్తుల జెండాలను ఎక్కడా ప్రదర్శించరాదు. లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదు. వీధుల్లో నలుగురికి మించి సంచరించకూడదు. గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉండటంతో కర్రలు ఇద్దరు మారనాయుధాలతో తిరగకూడదు. ఎవరైనా ప్రచారం చేయాలనుకుంటే ఒకరిద్దరూ ఆయా గ్రామాల్లో ఇళ్లకు వెళ్లి తమ అభ్యర్థి తరపున ఓట్లు అభ్యర్థించవచ్చు. ఎన్నికల గుర్తులు సూచించే కరపత్రాలు పంపిణీ చేసుకోవచ్చు. ఇలాంటి సమయంలో ఎవరి వద్దనైనా నగదు, మద్యం సీసాలు లభ్యమైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు.



ఈనెల 29వ తేదీ సాయంత్రానికి పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఈవీఎంలతో చేరుకుంటారు. వారు పోలింగ్ కేంద్రంలోనే బస చేస్తారు. ఈనెల 30న ఉదయం ఏడు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ముందుగా నమూనా ఓటింగ్ నిర్వహిస్తారు. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగనుండగా సదరు సమయంలోగా చేరుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

రాజ్యాంగం గొప్పతనాన్ని తెలుసుకోవాలి

- ఐడీఓసీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టరేట్ ఉద్యోగులు

నవతెలంగాణ - సిరిసిల్ల : భారత రాజ్యాంగ విలువలను, ప్రాథమిక సూత్రాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ భారత రాజ్యాంగ ప్రవేశిక పత్రాన్ని చదివి జిల్లా అధికారులు, కలెక్టరేట్, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. దేశ అభివృద్ధికి రాజ్యాంగం దిక్సూచిలాంటిదని అన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని భావితరాలకు తెలుపాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి వాహనంను ఢీకొట్టిన వాహనం

నవతెలంగాణ - చందుర్తి



రాజన్న సిరిసిల్ల జిల్లా లో రెండు పార్టీల ప్రచార వాహనాలు ఢీకొన్నాయి. స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీఎస్పీ అభ్యర్థి మోహన్ ఆదివారం ప్రచారానికి వెళ్తుండగా మండల కేంద్రంలో అటుగా వస్తున్న బిఆరెస్ నాయకుల వాహనం డీ కొనగా స్వల్పంగా వాహనం దెబ్బతిన్నది.దీంతో అభ్యర్థి మధ్య టీఆరెస్ నాయకుల మధ్య గొడవ జరిగింది.

మందుబాబులకు అడ్డాగా బస్తీ దావఖాన పరిసర ప్రాంతాలు





బస్తీ దావఖాన ముందు మందుబాబులు తాగి పడేసిన మద్యం సీసాలు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల మున్సిపల్ పరిధి రాజీవ్ నగర్‌లోని బస్తీ దావఖాన పరిసర ప్రాంతాలు మందుబాబులకు అడ్డాగా మారాయి. రాత్రి అయితే చాలు మందు బాబులు బస్తీ దావకానకు వెళ్లే మార్గం, బస్తీ దావకాన గేటు ముందు మద్యం సేవిస్తూ కాళీ సీసాలను అక్కడే పడేస్తున్నారు. ఇంతటితో ఆగకుండా ఖాళీ మద్యం బాటిల్లను సైతం పగలగొడుతూ బస్తీ దవఖాన పరిసర ప్రాంతాల్లో చిందర దరవందరగా చేస్తున్నారు. ఉదయం వేళ ఆసుపత్రికి వచ్చే సిబ్బంది, వైద్యం కోసం వచ్చే ప్రజలు మందు బాటిల్‌ను చూసి ఇబ్బందులకు గురవుతున్నారు. ఎలక్షన్ నేపథ్యంలో గ్రామాల్లోని బెల్ట్ షాపులను పోలీసులు మూసి వేయించినప్పటికీ, కొన్నిచోట్ల మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. రాత్రివేళ మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. బస్తీ దావకాన ఉన్న ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి మందు బాబులను కట్టడి చేయాలని కోరుతున్నారు.

ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

- బ్యాలెట్ వినియోగం కోసం ఫెలిసిటేషన్ సెంటర్ ఏర్పాటు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి



నవతెలంగాణ - సిరిసిల్ల

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉండి ఇది వరకే ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న సిబ్బందికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండి ఇప్పటి వరకూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని సిబ్బంది ఈ నెల 29వ తేదీ వరకూ సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్‌లో కార్యాలయాల పని వేళల్లో పోస్టల్ బ్యాలెట్‌ను సిబ్బంది వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు.

జిల్లా ఆసుపత్రిలో పసికందు మృతి

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

వైద్యం వికటించి అప్పుడే పుట్టిన పసికందు మృతి చెందిన ఘటన సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం బీవై నగర్ చెందిన బల్ల మీనాక్షి శనివారం సాయంత్రం మొదటి కాన్పు ప్రసూతి కోసం ఆస్పత్రికి వచ్చింది. కాగా రాత్రి నుంచి మీనాక్షికి నొప్పులు వస్తున్నాయని చెప్పిన, శరీరం చల్ల బడుతుందని వైద్య సిబ్బందిని సంప్రదించినా పట్టించుకున్న పాపాన పోలేదని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. ఆదివారం ఉదయం తమకు తెలియకుండా ప్రసూతి చేశారని, తీరా వెళ్లి అడిగితే పసికందు పుట్టి చనిపోయాడని సిబ్బంది తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వైద్యులు సరైన సమయానికి చికిత్స అందించి ఉంటే పసికందు బతికేవాడని విలపించారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డెలివరీ సమయంలో అంబ్లికల్ కార్డ్ బాబు మెడ చుట్టూ చుట్టుకొని ఉండవచ్చని, లేక జన్యుపరమైన ప్రాబ్లం ఏమైనా ఉండవచ్చునని, దానికి బాబు శాంపిల్ తీసుకొని జెనెటిక్ టెస్ట్ లేదా పోస్టుమార్టం చేయించి శాంపిల్స్ టెస్టు చేయించాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. తమ వంతు పూర్తి ప్రయత్నాలు చేసినట్లు వైద్యులు పేర్కొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. యువకుడి మృతి

నవతెలంగాణ - కొనరావుపేట



కొనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట, నిజమాబాద్ గ్రామాల మధ్యలో రోడ్డు ప్రమాదంలో నిజామాబాద్ గ్రామానికి చెందిన ఈర్ల బాబు(24) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మృతుడు పంట పొలం చదును చేసి రోడ్డు పైకి వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని ట్రాక్టర్ అదుపుతప్పడంతో తప్పించుకునే ప్రయత్నంలో ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కొడుకు(5), కూతురు(3) ఉన్నారు. బాబు మృతితో నిజామాబాద్ గ్రామంలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. ఘటనా స్థలానికి పరిశీలించిన ఎస్సై ఆంజనేయులు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కేతిరెడ్డి, అరుణ జగన్మోహన్‌రెడ్డి కోరారు.

ఓటర్ కార్డు లేదా..

- ఈ 12గుర్తింపు కార్డుల్లో ఏది ఉన్నా ఓటు వేయొచ్చు!
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల : ఈ నెల 30 వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా ప్రత్యామ్నాయంగా వివిధ గుర్తింపు డాక్యుమెంట్లను చూపించి ఓటు వేసే అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్ కల్పించిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఇంటింటా పంపిణీ చేసే ఫొటోతో కూడిన ఓటరు చీటీ కేవలం పోలింగ్ కేంద్రం, ఓటర్ల జాబితాలో క్రమ సంఖ్యతో కూడిన సమాచారం కోసం మాత్రమేనని చెప్పారు. ఓటు వేయడానికి వెళ్లే ముందు ఆ స్లిప్పుతోపాటు ఓటరు గుర్తింపు కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏదో ఒకటి గుర్తింపు పత్రం చూపించాలన్నారు.

ఈ 12గుర్తింపు కార్డులల్లో ఏ ఒక్కటైనా ఉండాలి..

- ఓటరు గుర్తింపు కార్డు, • ఆధార్‌కార్డు,
- ఎంఎన్‌ఆర్‌జీఏ జాబ్‌కార్డు,
- పోస్టాఫీస్ లేదా బ్యాంక్ జారీ చేసిన ఫొటోతో ఉన్న పాస్‌బుక్,
- కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు,
- డ్రైవింగ్ లైసెన్స్, • పాన్‌కార్డు, • ఆర్‌జీఐ జారీ చేసిన స్మార్ట్‌కార్డు,
- ఇండియన్ పాస్‌పోర్టు,
- ఫొటోతో కూడిన పింఛన్ మంజూరు డాక్యుమెంట్,
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్డు,
- ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం,

దివ్యాంగులు ఐడెంటిటీ కార్డు ఏదైనా ఒక గుర్తింపు కార్డులను తీసుకొని పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి పేర్కొన్నారు.

వందశాతం ఓటర్ సమాచార స్లీప్‌ల పంపిణీ పూర్తి

సిరిసిల్ల జిల్లాలోనీ సిరిసిల్ల,వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వందశాతం ఓటర్ సమాచార స్లీప్‌లను అధికారులు పంపిణీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటరు సమాచార స్లిప్పులను బూత్ లెవెల్ అధికారుల ద్వారా పంపిణీనీ చేపట్టారు. సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోనీ మొత్తం 547 పోలింగ్ కేంద్రాల పరిధిలోని 4,66,677మంది ఓటర్లకు ఇంటింటికీ ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేశారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ వనజ కుమారి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్దదని, దీన్ని రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం బాలప్రసాద్, సీతా రామంజనేయులు, దీప్తి, సునీత, శ్రీనివాస్, నవీన్ కుమార్, జబీఉల్లా, ఆఫ్రోజ్ సుల్తానా, సునీత, అనిత, సిబ్బంది స్వప్న, రహీం ఆశిరెడ్డి, సౌజన్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జగిత్యాల
సోమవారం | 27 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగబెల్లి నర్సిరెడ్డి
- కుటుంబ సంక్షేమ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగబెల్లి నర్సిరెడ్డి అన్నారు. జగిత్యాల కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య చేతుల మీదుగా ఇటీవల మరణించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తిరుకోవేల వెంకటేశం కుటుంబానికి ఆరు లక్షల చెక్కు


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ అలుగబెల్లి నర్సిరెడ్డి

ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. ప్రి ప్రైమరీ విద్యను ప్రారంభించాలని, ప్రభుత్వ విద్యకు నిధులను పెంచాలని, నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అన్నీ ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకొవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు అయిటి సుశీల, డాక్టర్ టి. శ్రీనివాస్, కోశాధికారి మనుపాటి బన్న, కుటుంబ సంక్షేమనిధి జిల్లా కన్వనర్ కొంద్ర అనీల్, కార్యదర్శులు ఆగమయ్య, పీ,వీ ప్రసాద్, శ్రీనివాస్‌రావు, గడ్డల శ్రీధర్, ఎమ్ డి కలిద్ పాషా, సిరిపురం శ్రీనివాస్, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రతి ఒక్కరూ కారు గుర్తుకొట్టేయాలి
- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

నవతెలంగాణ-మల్లాపూర్

స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే వారికి ప్రజలు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ పక్షాన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో తన తనయుడు నియోజకవర్గంలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ విద్య, వైద్యం అందేలా కృషి చేస్తారని చెప్పారు. ప్రజలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కష్టాలలో ఉన్నప్పుడు సేవ చేసే నాయకుడు డాక్టర్ సంజయ్ అని పేర్కొన్నారు. వైద్య వృత్తిలో ఉంటూ ప్రతిరోజు ప్రజలకు వైద్యం అందించి పేదల డాక్టర్‌గా పేరు పొందిన వ్యక్తిని అన్నారు. నిరంతరం సేవ చేసే నాయకుడికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టాలని అన్నారు. ఎన్నికల అప్పుడు వచ్చి వెళ్ళే నాయకుల కన్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ప్రజలు ఆచితూచి ఎన్నుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలను నిరంతరం మోసం చేస్తున్నాయని అన్నారు. సంజయ్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, నత్తి లావణ్య, ఉప సర్పంచ్ అమిన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్,మాజీ సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ గురిజాల నరసయ్య , రైతుబంధు జిల్లా సమితి సభ్యులు డీలర్ మల్లయ్య,, బైరి రవి, బైరి రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ కొట్టు.. ఓటు పట్టు

నవతెలంగాణ -మెట్‌పల్లి

ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార వేగం పెంచారు. ఇందులో భాగంగా ఆదివారం కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పట్టణంలోని ఇందిరానగర్, ప్రాంతంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌కి పట్టం కట్టాలని, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా ప్రాంతాల్లోని


యువతతో సెల్ఫీ దిగుతున్న డాక్టర్ సంజయ్

యువకులతో సెల్ఫీ దిగి యువతను ఉత్సాహపరిచారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని 23 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గెలుపు కోసం ఆదివారం వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి ఓటు అభ్యర్థించారు. వార్డులో ప్రజలకు నమూనా బ్యాలెట్ చూపిస్తూ రెండో నెంబర్‌పై ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్


ఓటు అభ్యర్తిస్తున్న కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి

ఎస్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్, శివ, చరణ్, గంగారాజం, వేణు గోపాల్, సాయిచరణ్, శేఖర్, నరేష్, మహిళలు పాల్గొన్నారు.



బస్సు లేక ప్రయాణికుల ఇబ్బందులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన నే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రయివేట్ వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ప్రజలను సభకు తరలించారు. జగిత్యాల డిపో పరిధిలోని చాలా బస్సులను బహిరంగ సభకు కేటాయించారు. దీంతో ఆయా రూట్‌ల్లో పలు సర్వీసులు రద్దు చేశారు. ఈ విషయం ప్రయాణికులకు తెలియక బస్టాండు ప్రాంగణంలో గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్టీసీ అధికారులు ముందుగానే పలు మార్గాలలో బస్సులను రద్దు చేస్తున్నామని తెలిపితే బాగుండేదని తాము ప్రయాణాలను వాయిదా వేసుకునే వారమని ప్రజలు పేర్కొన్నారు.



ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

కేంద్ర ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

శాసన సభ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి మేరకు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్‌నాయక్ (రిటైర్డ్), ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రాలు అన్నారు. ఆదివారం జిల్లాకు చేరుకుని ఐడీవోసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారిణి, రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లాలోని ఎన్నికలకు సంబంధించిన వివరాలను జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎపిక్ కార్డుల పంపిణీ, కమ్యూనికేషన్ ప్లాన్, మైక్రో పరిశీలకులు, పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ఈవీఎంల రాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్స్, ఎంసీసీ టీమ్, సి విజిల్, ఫిర్యాదులు, జిల్లా గ్రీవెన్స్ సెల్, తదితర అంశాలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూంను వారు సందర్శించారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, హెచ్. బసవ రాజేంద్ర, పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్, ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, రిటర్నింగ్ అధికారులు నరసింహ మూర్తి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగారావు


మాట్లాడుతున్న నర్సింగరావు

నవతెలంగాణ-మల్లాపూర్

ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దొబ్బే రాష్ట్ర ప్రభుత్వాన్ని కాకుండా ప్రజల బక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగారావు అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.15 ఏండ్లుగా స్థానిక ఎమ్మెల్యే అనేక అభివృద్ధి పనుల్లో కమీషన్లు తీసుకుంటూ అభివృద్ధిని చేయలేదని ఆరోపించారు. ప్రజలు, రాష్ట్రంతో పాటు కోరుట్ల నియోజకవర్గంలో మార్పు కోరుతున్నారని అన్నారు. ఎన్నికల్లో నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ రెండు లోపకారి ఒప్పందంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, పుంద్రా శ్రీనివాస్‌రెడ్డి, అల్లూరి మహేష్‌రెడ్డి, విజయేందర్ రెడ్డి, రఘు నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఏనుగు రాజారెడ్డి పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ ప్రెస్‌క్లబ్ ఎన్నిక


ఎన్నికైన టీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన కార్యవర్గం

నవతెలంగాణ-వెల్గటూర్

వెల్గటూర్ మండల కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మండల నూతన కార్యవర్గం జిల్లా కార్యదర్శి తిరుకోవెల వెంకటరమణ, జాతీయ కౌన్సిల్ మెంబర్ సోమా జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుశనపెల్లి రాజేందర్ (ఘంటారవం), ప్రధాన కార్యదర్శి తరల్ల అతిక్ (నవతెలంగాణ), కోశాధికారి మంచాల ఓదెలు(చట్టం), ఉపాధ్యక్షులు పోడేటి రవి గౌడ్ (తెలంగాణ కెరటం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్ష,కార్యదర్శులు టీడబ్లూజేఎఫ్ ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మొకనపెల్లి బాబు, బిడరి సతీష్, ఎండీ అప్సర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 47 రోజులుగా ఇండ్ల పోరాటం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 437/112/2లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 47 రోజులుగా ఇండ్ల పోరాటం నిర్వహిస్తున్నారు. ఈ పోరాటంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 12.00 గంటలకు జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు సుమారు 500 మందితో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈ ర్యాలీకి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ, తెలంగాణ రైతు రాష్ట్ర సహాయ కార్యదర్శి వర్ణ వెంకట్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ జి.తిరుపతి నాయక్, సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ముఖ్య అతిథితులుగా హాజరయ్యారు.

c m y k

నవతెలంగాణ
5
పెద్దపల్లి
సోమవారం | నవంబర్ 27.2023 | www.navatelangana.com

'ఆరు' నూరైనా 'హస్త' గతం

- 70 నుంచి 80 స్థానాలు కాంగ్రెస్‌కు గ్యారెంటీ
- మంథనిలో మళ్లీ ఎగరనున్నది కాంగ్రెస్ జెండా
- మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-ముత్తారం:
ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, ఆరు గ్యారంటీలతో రాష్ట్రంలో 70 నుండి 80 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మ్యానిఫెస్టో చైర్మన్, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే, మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గం ప్రజలందరూ తన కుటుంబ సభ్యులు లాంటి వారని, వారి సేవలో తన ఊపిరి ఉన్నంత వరకు పనిచేస్తానని, మంథని ప్రజల సేవలోనే నిరంతరం తన కుటుంబం ఉంటుందని, మంథనిలో మళ్లీ కాంగ్రెస్ జెండానే ఎగురుతుందని శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. కాళేశ్వరం రీ డిజైనింగ్ విధానానికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి వ్యతిరేకమని, ఎందుకంటే డాక్టర్ బాబాసాహెబ్ ప్రాణహిత చేవెళ్ల చేపట్టి యావత్ తెలంగాణ రైతు సోదరులకు సాగునీరు అందించాలన్నది కాంగ్రెస్ ఉద్దేశ్యమన్నారు. ఆ ప్రాజెక్టు దాని పక్కన పెట్టి కాళేశ్వరం ఎత్తిపోతల పథకమని మొదలుపెట్టారని తెలిపారు. పెద్ద ఎత్తున కరెంట్ బిల్లు ఖర్చుతో దానికి తోడు రివర్స్ లిఫ్టింగ్ అని ఏక్కడ కూడా సక్సెస్ కాలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పూర్తిగా కుటుంబ పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. నీళ్లు, నిధులు, నియమకాలు వారి కుటుంబానికే దక్కాయని, తెలంగాణ ప్రజలు కేసీఆర్ చేతిలో దగా పడ్డారని అన్నారు. బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమ గీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని, 30న జరిగే ఎన్నికల్లో ఓటుతో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పనున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల రూపాయలు 2500లు, 500లకి గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుక, కౌలు రైతులకు సంవత్సరానికి ఎకరాకు రూ.15వేలు, రైతు కూలీలకు సంవత్సరానికి రూ 12వేలు, వరి పంటకు క్వింటాలుకు 500 బోనస్ అందిస్తామని అన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ఇంటి స్థలం, గహ నిర్మాణానికి 5 లక్షలు అందిస్తామని అన్నారు. యువ వికాస పథకం ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్ ఆసరా పెన్షన్ 4వేల రూపాయలకు పెంచడం జరుగుతుందని అన్నారు. మంథని నియోజకవర్గం ప్రజల సేవలో తమ కుటుంబం 35 సంవత్సరాల నుంచి ఉందని, ఈ ప్రాంత ప్రజలకు తమ కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. తన తండ్రి మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం ఈ ప్రాంత ప్రజల సమస్యల కోసం నిత్యం ఆలోచించే వ్యక్తి అని, అతనిని దగ్గరగా చూసిన వ్యక్తిగా తనకుకూడా అవే లక్షణాలు వచ్చాయన్నారు. రింగ్‌రోడ్డు ప్రతిపాదన చేయటంతో పాటు పనులు ప్రారంభించింది కూడా శ్రీపాదరావు అన్నారు. చదువుకున్న వ్యక్తిగా తాను ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని ముఖ్యంగా ఆడపిల్లలు చదువులో ముందుండాలని ప్రతి మండలానికి జూనియర్ కళాశాల, మంథనిలో జెఎన్టీయూ కళాశాల, ఐటీఐ హార్టికల్చర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో మంథని నియోజకవర్గంను అన్నివిధాలుగా అభివృద్ధి చేయటం జరిగిందని, తాను ప్రభుత్వం నుంచి తీసుకవచ్చే నిధుల విషయంపైన ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కోర్టుకు వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మంథని నియోజకవర్గంలో గత 10 సంవత్సరాలు అరాచక పాలన సాగిందన్నారు. పది సంవత్సరాల్లో జరిగిన హింసాత్మక సంఘటనలు ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఫ్యాక్షనిజం అంటే ఒకప్పుడు రాయలసీమ... ఇప్పుడు మంథని అని అంటున్నారు... రెండు సంవత్సరాల క్రితం జరిగిన లాయర్ దంపతుల హత్యను దీనికి ఉదాహరణ అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, మార్పు కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాష్ట్రంలో ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, మంథని నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులతో అధిక మెజారిటీ సాధించి తాను ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

క్రిస్టియన్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ రాష్ట్రంలోని క్రిస్టియన్ల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని పట్టణం మార్కండేయకాలనీలోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహిం చిన క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలోని 1 కోటి రూపాయలతో క్రిస్టియన్ భవన నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు, క్రిస్టియన్ మైనార్టీ సంఘాల నాయకులు ప్రకాష్, జిమ్మిబాబు, దివాకర్, లాజరస్, దయానంద్ గాంధీ తదితరులున్నారు.

అందుబాటులో ఉండే నాయకుడికి మా మద్దతు

రేణుకుంట్ల కొమురయ్య మాదిగ



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-మంథని
అందుబాటులో ఉండే నాయకుడు జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు మా మద్దతు తెలుపుతున్నామని, పదవిలో ఉన్నా లేకున్నా జడ్పీ చైర్మన్ సేవలు అమోఘమని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను గెలిపించుకుంటే అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యమవుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ అన్నారు. ఆదివారం మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ పరిధిలో ఉన్న ఫంక్షన్ హాల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో అగ్రకుల అభ్యర్థుల కుట్రలు ఎదురొడ్డి, అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి పుట్ట మధు సేవా దృక్పథానికి యావత్ దళిత సమాజం హార్షం వ్యక్తం చేస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్టమధును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సంతోష్ మాదిగ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న కళాబృందం

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నియోజ కవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్వో అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ రామగుండం నోడల్ అధికారి స్వరూప రాణి ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గ పలు ప్రాంతాల్లో ఓటు అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఎన్టీపీసీ మార్కెట్, వర్క్ షాప్ ఆటోనగర్, కష్ణానగర్, ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్, రమేష్ నగర్ సర్కిల్, అడ్డగుంటపల్లి అబ్దుల్ కలాం బస్టాండ్ ప్రాంతాల్లో ఓటు అవగాహన సదస్సు నిర్వహించారు. చైతన్య రథంతో కళాజాతర బందం కళాకారులచే ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో ప్రజలను చైతన్యపరిచారు.

ఆశయం, ఆలోచన ఉన్న నాయకుడిని ఆదరించండి

- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
ఆశయం,ఆలోచన ఉన్న నాయకుడినైన తనను ఆదరించాలని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ రామగుండం ప్రజలను కోరారు. రామగుండం కార్పొరేషన్ 5వ డివిజన్ ప్రశాంత్ నగర్‌లో ఆయన ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ వడ్లూరి రవి ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమంలో సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ తాను అధికారంలోకి రాకముందు ఇక్కడ అపరిశుభ్ర వాతావరణం ఉండేదని, రోడ్లు సరిగా లేకుండా, త్రాగడానికి మంచి నీరు సౌకర్యం లేకుండా, డివిజన్ మొత్తం చీకటితో ఉండేదని అన్నారు. తాను అధికారంలోకి వచ్చాక ఇక్కడ ఉన్న రోడ్లు, డ్రైనేజీ, 24 గంటల మంచినీరుని అందించానని, ఇక్కడ అభివద్ధి జరిగింది అంటే కేవలం నేను చేసిన పనులు మాత్రమేనని అన్నారు. మీరు ఒకసారి ఓటు వేసేముందు ఆలోచించాలని, ఎవరు గెలిస్తే ఈ ప్రాంతంతో పాటు ఇక్కడ ఉన్న యువతి, యువకులకు, కార్మికులు, కర్షకులకు బడుగు బలహీన వర్గాలకు మంచి జరుగుతుందని ఆలోచించాలన్నారు. 30న జరిగే ఎన్నికల్లో గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇక్కడ చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలపడేలా, ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, మోలుగురి వీరన్న, కోదాటి ప్రవీణ్, కిషోర్ పటేల్ తదితరులున్నారు.

అభివృద్ధికి పట్టం కడుదాం

బొల్లం లింగమూర్తి పటేల్



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ-మంథని
బహుజన బిడ్డ పుట్ట మధుకే మా మద్దతు అని, మంథని అభివృద్ధికి పట్టం కడుదామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు సుంకరి పోతరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి మంథని నియోజకవర్గాన్ని ఒకే వర్గం పాలిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగాఉన్న కాలంలో పుట్ట మధు అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్, జక్కుల సతీష్, కాల్వ మధు, గరిగే కోటీశ్వర్, ఆకుల శ్రీనివాస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్

- సీఎం కేసీఆర్ చేతుల్లోనే రాష్ట్రం సుభిక్షం
- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తూ.. పేదల పాలిట ఆశాజ్యోతిగా సీఎం కేసీఆర్ నిలిచారని రామగుండం శాసనసభ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ హనుమాన్ నగర్, 29వ, 37వ డివిజన్‌లో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఇంటింటా తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను అదేవిధంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం చీకటిమయమైందని అన్నారు. ఎటువంటి సంక్షేమం లేకుండా ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. మంచి చేసే నాయకుడికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని.. ఇంతటి గొప్ప పాలన చేస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రాబోయే ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని.. కారు గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే చందర్ కోరారు. అనంతరం 300 మంది యువకులు పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ పెంట రాజేష్, ఇంజపురి పులేందర్, కొమ్ము వేణు, నాయకులు సిరికొండ విజయ్, బొల్లెన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
పెద్దపల్లి
సోమవారం | నవంబర్ 27,2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్‌పై శిక్షణ



మాట్లాడుతున్న ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఎన్టీపీసీ టీటీఎస్‌లోని ఈడీసీ ఆడిటోరియంలో రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆదేశాల మేరకు పీవో ఏపీవో ఓపీవోలకు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంపత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల విధుల శిక్షణ విభాగం నోడల్ అధికారి సంపత్ రావు మాట్లాడుతూ పీవో, ఏపీవో, ఓపీవోలకు ఈసీఐచే జారీ చేయబడ్డ పోలింగ్ విధుల హ్యాండ్ బుక్ అందజేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్‌లను రెండు, మూడు సార్లు చదవాలని, వాటిని అనుసరించి పీవో,ఏపీవో యొక్క విధులు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు విధులు, సమయం తేదీలు వివరాలను వివరించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, లాఅండ్ ఆర్డర్‌కు భంగం కలిగించే కార్యక్రమాలు జరిగినచో సంబంధిత సెక్టార్ అధికారి, ఆర్‌వో అధికారికి తక్షణమే ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. మాక్ పోలింగ్ ప్రక్రియపై, పోలింగ్ ఏజెంట్‌తో సమన్వయంగా వ్యవహరించి, వివరిస్తూ పూర్తిపారదర్శకంగా ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో రామగుండం ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంపత్ రావు, మాస్టర్ ట్రైనర్స్ బందం, పీవో, ఏపీవో, ఓపీవోలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయలేదు

▸ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు


మాట్లాడుతున్న శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మంథని
అధికారంలోకి వచ్చిన చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయలేదని మంథని ఎమ్మెల్యే తెలంగాణ మ్యానిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరోపించారు. ఆదివారం మంథని మండలంలోని, బిట్టుపల్లి, గద్దల పల్లి(ధర్మారం) గ్రామలలో ప్రచారం నిర్వహించి మాట్లా డుతూ బీజేపీ, బీఆర్ఎస్ కొందరు ఇందిరమ్మ ఇండ్లలో నివాసముంటూ కాంగ్రెస్‌ను విమ ర్శించడం తగదన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వం ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఎవరికి రాలేదని, కనీసం 10 సంవత్స రాలుగా రేషన్ కార్డులలో పేర్లను కూడా నమోదు చేయలేకపోవడం విచారకర మన్నారు. తాము గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదవారికి అండగా ఉంటామని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే తూచా తప్పకుండా చేస్తుందన్నారు.రైతులకు మెరుగైన కరెంట్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about Criminal Cases:
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) 536 of 2011 (Public interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name of Address of Candidate : ASHOK VEMULA
H.No.21-2-108/1. Markandeya Colony, Godavarikhani
Name of Political Party : NEW INDIA PARTY
Name of the Election : MEMBER OF LEGISLATIVE ASSEMBLY
Name of Constituency : 023-RAMAGUNDAM

I, ASHOK VEMULA a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Sections(s) of Acts concerned and brief description of offence(s)
1.	I Addl JMFC Kothagudem	CC No. 547/2021	Summons	498(A), 506 R/w 34 of IPC 3&4 DP Act & Sec (6) of Women Prohibition Act
2.	Addl ASST SESSSION Judge (Kothagudem)	SC/389/2022	Consideration of Charges	20(b), 452, 307 of IPC
3.	II Addl JMFC (Mancherial)	CC/409/2022	Summons	406, 323, 504, 506 of IPC

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.	Maximum Punishment Imposed.
1	NIL	NIL	NIL
2	NIL	NIL	NIL
3	NIL	NIL	NIL

* In the case to council to states or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of Constituency

Sd/- ASHOK VEMULA

గెలిస్తే అభివృద్ధికి చిరునామాగా రామగుండాన్ని నిలుపుతా


ప్రచారం నిర్వహిస్తున్న సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:
ఈ ఎన్నికల్లో నేను గెలిస్తే అభివృద్ధికి చిరునామాగా రామగుండాన్ని నిలుపుతానని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఓసీపీ-2,8వకాలనీలో సింగరేణి రిటైర్డ్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంపుపై వంటి ఇతర సమస్యలను కూడా తీరుస్తానని ఆయన వివరించారు. ఈసారి ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా నా గుర్తు వజ్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సురేష్ పటేల్,రాజేష్ నాయక్, సిగ్గు నాయక్, కోలేటి సందీప్, అనిల్,నరేష్, అంకం కుమార్, రాంచందర్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, నీలి రమేష్, పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు


అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేస్తున్న నాయకులు

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండల కేంద్రంలో అల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మామిడిపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్‌కు పూలమాలలు వేసి, ఓటు హక్కును ఇచ్చింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ ఎంపీటీసీ దండే వెంకటేశ్వర్లు, జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ నాయకులు కుస్కుంట్ల రామ్‌గోపాల్ రెడ్డి, అమరగానీ ప్రదీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

(for Candidate to publish in News paper, TV)

Declaration about Criminal Cases:
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) 536 of 2011 (Public interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name of Address of Candidate : NELIKANTI RAMU
H.No.16-9-254, Kalyan Nagar, Godavarikhani.
Name of Political Party : Independent
Name of the Election : Telangana state Legislative Assembly
Name of Constituency : 023-RAMAGUNDAM

I, NELIKANTI RAMU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Sections(s) of Acts concerned and brief description of offence(s)
1.	PRINCIPAL JMFC at GODAVARIKHANI	CR No. 136, CC No.904/2020 GDK PS-II Town	Trail	427, 447
2.	1ST Addl JMFC at GODAVARIKHANI	CR No. 188/2020, CC No. 333/2020 GDK PS I-Town	Trail	290, 324, 323, R/W 34
3.	JMFC at Mancherial	CR No. 562/2021, PS Mancherial, CC No. 333/2022	Trail	341, 506, R/W-34

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.	Maximum Punishment Imposed.
1	NIL	NIL	NIL
2	NIL	NIL	NIL
3	NIL	NIL	NIL

* In the case to council to states or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of Constituency

కాంగ్రెస్ హయాంలో నాణ్యత లేని కరెంట్

▸ లోఓల్టేజీతో రైతులు ఇబ్బంది పడ్డది వాస్తవం కాదా ▸ ఈద శంకర్ రెడ్డి


మాట్లాడుతున్న ఈద శంకర్ రెడ్డి

నవతెలంగాణ-మంథని
ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నాణ్యతలేని సీక్రెట్ ఇచ్చారని లో వోల్టేజ్‌తో రైతులు ఇబ్బంది పడ్డది వాస్తవం కాదా అని మంథని నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, మాజీ ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మంథనిలోని రాజగుహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడమే బీఆర్ఎస్ లక్ష్యం అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఫ్రీ కరెంటు ఇచ్చినా నాణ్యత ఉండేది కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉచిత కరెంట్ ఇచ్చినా రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడ్డది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేయకపోవడంతో ఓల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతే వారం రోజుల పాటు రైతులు అవస్థలు పడ్డారని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ రంగానికి, గృహ అవసరాలకు నాణ్యతమైన కరెంట్ అందించాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ముందుకు సాగుతుందన్నారు. కారు గుర్తు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ విలేకరుల సమావేశంలో మంథని మార్కెట్ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి,తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
7
కరీంనగర్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

జ్యోతిష్మతి సీబీఎస్ఈ పాఠశాల అకాడమీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 1995 నుండి 2003 సంవత్సరం వరకు జ్యోతిష్మతి సీబీఎస్ఈ పాఠశాల అకాడమీ విద్యాసంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. జ్యోతిష్మతి కళాశాల శృష్టి సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు ఆధ్వర్యంలో గురువులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలతో తమకున్న అనుభవాలను, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పి ఇంతటి వారిని చేసిన గురువులతోపాటు చైర్మన్ సాగర్ రావు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం పలువురు గురువులు మాట్లాడుతూ.. జ్యోతిష్మతి విద్యాసంస్థలు ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకెళ్లిందని గుర్తు చేశారు. కళాశాలకు వెన్నుదన్నుగా నిలిచి ఎందరికో బతుకునిచ్చిన చైర్మన్ జువాడి సాగర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జ్యోతిష్మతి విద్యాసంస్థల సెక్రటరీ జువ్వాడి సుమిత్‌సాయి, జ్యోతిష్మతి పాఠశాల సీబీఎస్ఈ పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ థామస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - సైదాపూర్



రాజ్యాంగాన్ని మారుస్తామని.. రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడే ముఖ్యమంత్రిని.. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు. 30న అందరూ ఓటు వేయాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దంత సుధాకర్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ - వీణవంక



మండలంలోని పోతిరెడ్డిపల్లి, శ్రీరాములపేట తదితర గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో శనివారం రాత్రి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోతిరెడ్డిపల్లి సర్పంచ్ పంజాల అనూషసతీష్, ఎంపిటిసి రాదారపు రాంచందర్, మండల అధ్యక్షుడు శ్యాం సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు పరిపాటి పవన్‌రెడ్డితో పాటు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కిష్టంపేట ఉప సర్పంచ్ అప్పాల శంకర్, మామిడాలపల్లి, కిష్టంపేటకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కొమ్మిడి రాకేష్‌రెడ్డి, మ్యాక వీరయ్య, వావిలీల సత్య నారాయణ, నల్ల కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

నగరంలో ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం



కరీంనగర్‌లో కేంద్ర బలగాల ఇన్‌స్పెక్టర్ విపిన్ సింగ్, స్థానిక రూరల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. 65 మంది పోలీసులతో బొమ్మకల్, రజ్వీచమాన్, ప్రియదర్శిని కాలనీ, కృష్ణానగర్ ప్రాంతాల్లో 4కిలోమీటర్ల మేర ఈ కవాతు నిర్వహించామన్నారు. ఈ కవాతులో కేంద్ర సాయుధ బలగాలతో పాటు జిల్లా పోలీసులు, స్థానిక పోలీస్ అధికారులు, జిల్లా హెడ్ క్వార్టర్స్ నుంచి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్స్ పాల్గొన్నాయన్నారు. ప్రజల్లో ఎన్నికల నియమావళి, ఉల్లంఘనలు, 100 డయల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ-విజిల్ ఆప్‌పై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు రాజ్ కుమార్, రవీందర్, ఇంద్రాసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సిల్వర్ మెడల్ సాధించిన అల్ఫోర్స్ విద్యార్థిని



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని గోపాలరావుపేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన విద్యార్థిని వి.సరస్వతి కరాటే కటాస్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ నెల 17, 18, 19 తేదీల్లో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి అండర్ 14 కరాటే కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ - జమ్మికుంట



మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి కుమారస్వామి, అప్పాల రవి, నాగపూరి శ్రీనివాస్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రణవ్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, నాయకులు ఎగ్గేటి సదానందం, ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ - జమ్మికుంట



మున్సిపాలిటీలోని పలు వార్డులలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబుకు మద్దతుగా పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో, ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, నాయకులు పందిళ్ళ శంకర్, మారుతిరెడ్డి, అప్పాల నేతాజీ, జీయా ఉల్ అలీ, మనోజ్‌రెడ్డి, సలీం పాష, ఎర్రం సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చల్లూరులో మద్యం పట్టివేత

నవతెలంగాణ-వీణవంక : మండలంలోని చల్లూరు గ్రామం నుండి ఓ కారులో మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఎండీ ఆసీఫ్ తెలిపారు. చల్లూరు గ్రామంలో శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారులో సుమారు రూ.91వేల విలువైన మద్యాన్ని దేశాయిపల్లికి చెందిన బీజేపీ నాయకులు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా అశోక్ రెడ్డి, పాకాల శ్రీనివాస్ రెడ్డి, గాలేటి సురేందర్ రెడ్డి, చల్లూరు వైన్ షాపు మేనేజర్ నారాయణదాసు అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అల్ఫోర్స్‌లో కార్తీక పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్‌లో ముందస్తు కార్తీక పౌర్ణమి ఉత్సవాలను అల్ఫోర్స్ కార్తీక మాసోత్సవ్ పేరుతో నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పూజను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన 'కార్తీక మాస మహత్యం' నాటిక ఆద్యంతం ఆకట్టుకుంది. 20 మంది విద్యార్థులు పార్వతీ-పరమేశ్వరుల వేషధారణలో విచ్చేసారని, 200 మందికి పైగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో నిర్వహించిన కార్తీక మహోత్సవానికి మరింత వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోచమ్మతల్లికి బోనాలు



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో పోచమ్మతల్లికి పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బోనాలను భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని, ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యంతో పాటు నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీటీసీ మ్యాన మురళీధర్, వార్డు సభ్యులు వేముల లక్ష్మీశంకరయ్య, వేముల శ్రీనివాస్, తేళ్ల చంద్రయ్య, వేముల రాజమౌళి పాల్గొన్నారు.

c
m
y
k

గంగాధర మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం


మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - గంగాధర

గంగాధర మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కొండన్నపల్లి, గంగాధర, ఇస్తారుపల్లి, వెంకంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గంగాధర ఎల్లమ్మ చెరువు కట్ట మరమ్మతులు పూర్తి చేసి పంటలకు సాగునీరు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ ఎడమ, కుడి కాలువ పనులను పూర్తి చేస్తానని, ఇప్తార్‌పల్లి, నారాయణపూర్ గ్రామాలను ముంపు గ్రామాలుగా ప్రకటింపజేసి, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పరిహారం అందేలా చేస్తానని ప్రజలకు భరోసనిచ్చారు. పుట్టిన ఊరు నారాయణపూర్, పెరిగిన ఊరు గంగాధర అని చెప్పుకునే ఎమ్మెల్యే రవిశంకర్ ఆ గ్రామాలకు చేసిందేంటని ప్రశ్నించారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఆశీర్వదించాలని, అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు గంగాధర ఎల్లమ్మ చెరువు కట్ట తెగిన ఎమ్మెల్యే రవిశంకర్ మరమ్మతులు చేయించడంలో శ్రద్ధ చూపక రైతులు నాలుగు పంటలు నష్టపోయి దాదాపు 2 నుండి 3 లక్షల వరకు నష్టపోయారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో నారాయణపూర్ ఎడమ, కుడి కాలువ పనులు గజం కూడా ముందుకు సాగలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాలువ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, గంగాధర మండలంలోని మధురానగర్, వెంకంపల్లి, ఉప్పరమల్యాల, కాసారం, తాడిజెర్రి, గర్షకుర్తి గ్రామాలతో పాటు బోయినిపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో పంటలకు సాగునీరు అందేలా చేస్తానని అన్నారు. పదేళ్లు గడిచిన నారాయణపూర్ గ్రామ ప్రజల సమస్యను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని అన్నారు. ఈ ప్రచార సభలో కొండగట్టు ఆలయ కమిటీ మెంబర్ పుల్కం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు పడాల రాజన్న, జారతి సత్యం, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ యువత అభివృద్ధి బాధ్యత నాదే

వొడితల ప్రణవ్ బాబు



నవతెలంగాణ - హుజురాబాద్

నియోజకవర్గంలోని యువత అభివృద్ధి బాధ్యత నాదేనని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు స్టడీ సెంటర్లు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్తపల్లి, శంకర్ రైస్ మిల్ ఏరియా, సూపర్ బజార్, డీసీఎంఎస్ కాంప్లెక్స్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మూడు గంటల విద్యుత్తు ఇస్తారంటూ వివిధ పార్టీల నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 24 గంటల ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రైతులెవ్వరు మోసపూరిత మాటలు నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీల అమలు చేస్తామని అన్నారు. పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కర్నాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని.. హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని బీఆర్ఎస్ చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎవరు ఆపారని అన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యానందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఈటల రాజేందర్‌ను గెలిపిస్తూ వస్తున్నారని, ఈ నియోజకవర్గ ప్రజలను కాదని గజ్వేల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్‌కు వెళ్లి గజ్వేల్ ముద్దుబిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి హుజురాబాద్ బిడ్డనని చెప్తున్నాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లు గడుస్తున్నా కనీసం తన సొంత మండలం కమలాపూర్‌లోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని పరిస్థితిలో ఈటల రాజేందర్ ఉన్నారని అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధితోపాటు హుజూరాబాద్‌ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి అప్సర్, నాయకులు ఖాలిక్ హుస్సేన్, తౌశిఫ్, అశ్వక్, బండ నవీన్, టేకుల శ్రవణ్, కొలుగురి సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

'అల్ఫోర్స్' స్కాలర్‌షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు అనూహ్య స్పందన


విద్యార్థులతో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

అల్ఫోర్స్ వివిధ బ్రాంచీలలో అల్ఫోర్స్ స్కాలర్‌షిప్ ఆప్టిట్యూడ్ టెస్టు ఆదివారం నిర్వహించింది. వివిధ ప్రాంతాల నుంచి పదో తరగతి విద్యార్థులు 4753 మంది హాజరయ్యారు. ఈ టెస్టు ద్వారా మెరిట్ సాధించిన విద్యార్థులకు ఐఐటీ, నీట్ రెండు సంవత్సరాల ప్రోగ్రాంలో స్కాలర్‌షిప్ ఇస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థలు డైరెక్టర్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. ఏఎస్ఏటీకి మంచి స్పందన రావడం నాకెంతో ఆనందంగా ఉందని తెలిపారు.

కాంగ్రెస్ కావాలా.. కరెంట్ కావాలా..

- 55ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తాగు, సాగు నీళ్లు ఇవ్వలే
- అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ ఓటెయ్యండి
- స్థానిక బిడ్డ అయిన రవిశంకర్‌ను మరోసారి గెలిపించండి
- చొప్పదండి రోడ్ షోలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

నవతెలంగాణ - చొప్పదండి

కాంగ్రెస్ కావాలా.. కరెంట్ కావాలా.. ఒక్కసారి ఆలోచించి మీరే నిర్ణయించుకొని ఓటు వేయండి అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ సాగునీరు, తాగునీరు, కరెంటు ఇయ్యలేదన్నారు. రైతులకు 73 వేల కోట్ల రూపాయలను రైతుబంధు కింద 70లక్షల మంది రైతుల ఖాతాల్లో జమచేస్తూ ఇస్తున్నామన్నారు. మూడు గంటల కాంగ్రెస్ కావాలా, 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా అని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే పాలిస్తాయా, ముళ్ల చెట్లకు నీళ్ల పోసి పండ్లు కావాలంటే పండ్లిస్తాయా అని.. కాంగ్రెస్‌కు ఓటు వేసి పనులు కావాలంటే అయితాయా అని, అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి అని అన్నారు. మన్మోహన్‌సింగ్‌ని తిట్టి ప్రధాని అయిన నరేంద్రమోడీ 400 గ్యాస్ ధరను 1200 రూపాయలు చేశాడన్నారు. మన బీఆర్ఎస్ అధికారం చేపట్టిన వెంటనే 400 రూపాయలకే గ్యాస్ అందిస్తామన్నారు. నియోజకవర్గంలో స్థానిక బిడ్డ అయిన సుంకె రవిశంకర్ ఐదు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పనులు చేశారని గుర్తు చేశారు. మరోసారి అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 93 లక్షల తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యాన్ని అందిస్తామన్నారు. రైతులు, రైతు కూలీలు అందరికీ కెసిఆర్ బీమా పథకం కింద 5 లక్షల బీమా అందిస్తూ భరోసా కల్పిస్తామన్నారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజలు సౌమ్యులు, శాంతి కాముకులు ఆలోచన చేసి నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి స్థానిక బిడ్డ అయిన రవిశంకర్ ను అసెంబ్లీకి పంపించండని కోరారు. అంతకు ముందు కేటీఆర్‌కు చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ ఘన స్వాగతం పలికి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బిడ్డను, ఊపిరి ఉన్నంతకాలం మీకు సేవ చేస్తానని, చొప్పదండి నియోజకవర్గంలో 600 కోట్లతో కొండగట్టు అభివృద్ధి తో పాటు, వంద పడకల ఆస్పత్రి , 33 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులను చేపట్టినట్లుగా తెలిపారు. చొప్పదండిలో మినీ స్టేడియం, మినీ ట్యాంక్ బండ్, సిరిసిల్లల చొప్పదండి మున్సిపాలిటీని గల్లి గల్లి అభివద్ధి చేయాలని కేటీఆర్‌ను కోరారు. గెలిచిన వెంటనే రవిశంకర్ అడిగిన పనులను చేపడుతామని కేటీఆర్ హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీ సంఖ్య జనం తరలివచ్చారు.

బీజేపీ అభ్యర్థులను ఓడించండి

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి


కరపత్రాలను పంపిణీ చేస్తున్న మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

ప్రజల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ, మతోన్మాద పాసిస్ట్ విధానాలు అనుసరిస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్న బీజేపీ అభ్యర్థులను ఓడించాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి కోరారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో సీపీఐ(ఎం) రాజకీయ విధానాన్ని తెలిపే కరపత్రాన్ని ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ 10 సంవత్సరాలలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, రక్షణ రంగం, విమానాశ్రయాలను బడా పారిశ్రామికవేత్తలకు అప్పనంగా అమ్ముతున్నారని విమర్శించారు. పప్పు, పాలు, నూనె తదితర నిత్యావసర సరుకుల ధరలపై జిఎస్టి పన్నులు వేసి ప్రజానీకాన్ని దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా.. ఇప్పటికే ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను రోజురోజుకు పెంచుతూ ప్రజలపై భారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి ప్రతి పేద కుటుంబానికి 15లక్షల రూపాయలు జమ చేస్తానని ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలను చిత్రహింసలకు గురిచేస్తూ నగ్నంగా ఊరేగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు కలిసి ఉండడం ఓర్వలేక కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజేపీని ప్రజలు ఓడించాలని అన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, రాములు, దండిగారి సతీష్, తిప్పరబోయిన శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి.. జీవితాంతం రుణపడి ఉంటాను

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం



నవతెలంగాణ - రామడుగు

ఒక్కసారి ఆశీర్వదించి గెలిపించండి, ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని వెలిచాల గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండుసార్లు ఓడిపోయాను ఈ ఒక్కసారి గెలిపించాలని ప్రజలను వేడుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో, ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. కాగా గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కుల సంఘాల నాయకులు, యువకులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వీర్ల నర్సింగరావు, ఉప్పుల అంజనిప్రసాద్, బండపెల్లి యాదగిరి, కాడె నర్సింగం, కోల రమేష్, పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, వన్నారం ఎంపీటీసీ జవ్వాజి హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జగిత్యాల
సోమవారం | 27 నవంబర్ 2023 | www.navatelangana.com

ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనాలు

- వృథా అవుతున్న నిధులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-రాయికల్

పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కానీ క్షేత్ర స్థాయిలో పల్లె ప్రకృతి వనాల్లో ఎండిన కర్రలే కనిపిస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాల పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలు నీళ్లు లేక ఎండి పోతున్నాయి. సరైన నిర్వహణ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మొక్కలు వేసవికాలం రాకముందే ఎండిపోతున్నాయి. మొక్కలు దెబ్బ తినకుండా ఏర్పాటు చేసిన కంచెలు సైతం ఎక్కడికక్కడే పడి ఉన్నాయి. గ్రామాల్లో బోర్డులు ఏర్పాటు చేశారే తప్పా, ప్రకృతి వనాలను పట్టించుకునే నాథుడే లేడనే విమర్శలు ఉన్నాయి.

రాయికల్ మండలంలోని 32 గ్రామాలకు 31 గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను ఉపాధి హామీ పథకం, పంచాయతీ నిధులతో ఏర్పాటు చేశారు. ఒక్కో పల్లె ప్రకృతి వనాలనికి ప్రభుత్వం సుమారుగా రూ. 5 లక్షల నిధులు మంజూరు చేసినప్పటికీ నిర్వహణ గాలికి వది లేయడంతో నిధులు వృథా అవుతున్నాయనే విమర్శలు న్నాయి. పల్లె ప్రకృతి వనాల చుట్టూ ఏర్పాటు చేసిన కంచెలు కూలిపోవడంతో పశువులు, గొర్రెలు, మేకల సంచారం వల్ల పెరిగిన మొక్కలు సైతం నేలవాలుతున్నాయి. పల్లె ప్రకృతి వనాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని గ్రామపంచాయతీలకు, ట్రాక్టర్ నీటి ట్యాంకర్ అందించిన నిరుపయోగంగానే కనిపిస్తున్నాయి. రోజుల తరబడి నీటిని సరఫరా చేయక పోవడంతో ఉన్న కాస్త మొక్కలు కర్రలుగా మారుతున్నాయి.


చెర్లకొండాపూర్ పల్లె ప్రకృతి వనంలో ఎండిపోయిన మొక్కలు



ఆహ్లాదం పంచని పల్లె వనాలు..

ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల్లో ఆహ్లాదం కనిపించడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి పల్లె ప్రకృతి వనాలను కొన్ని చోట్ల గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయడంతో ప్రకృతి వనాలకు చేరుకోవాలంటే ఆహ్లాదం మాట పక్కన పెడితే ఆయాసం వచ్చే పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు మరికొన్ని గ్రామాల్లో చెరువులు శ్మశాన వాటికల పక్కనే పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడంతో పల్లె ప్రజలు ఆహ్లాదం కోసం అక్కడికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది.

మా పరిధిలోకి రాదు : సుష్మా ఎంపీఓ

పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు మా పరిధిలోకి రాదు. ఈజీఎస్ ఏపీవో, ఎంపీడీవో పరిధిలోని అంశం కాబట్టి సంబంధిత వివరాలు ఏపీవోని అడగండని తెలిపారు.

రెండు సంవత్సరాల వరకే మా బాధ్యత : ఈజీఎస్ ఏపీఓ -దివ్య

ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల నిర్వహణ రెండు సంవత్సరాల వరకు మాత్రమే ఈజీఎస్ క్రింద నిర్వహణ చేపడుతాం. మార్చి 2022 వరకు శివాజీనగర్, ఇటిక్యాల మినహా దాదాపు 30 గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాల సంరక్షణ బాధ్యతలు చేపట్టాం. రెండు సంవత్సరాల తర్వాత వాటి బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,ప్రజా ప్రతినిధులకు ఉంటుంది.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలలో ఎంతో గుర్తింపు ఉన్నదని, మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకరరావు అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో అమర్నాథ్, ఆర్ఐ జానీమియా, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

మల్యాల:మల్యాల మండలంలోని బ్లాక్ చౌరస్తాలో 74వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాది బొల్లి కిషన్ పూలమాలలు వేసి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దొనకొండ రమేష్, ముప్పారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


నివాళలర్పిస్తున్న అదనపు ఎస్పీ ఎస్పీ ప్రభాకర్‌రావు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్: సుపరిపాలనకు దిక్సూచి రాజ్యాంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షుడు బొల్లం విజయ్, పి.హన్మంత్‌రెడ్డి, ఎండి.యాకూబ్, పి.ఆశోక్‌రావు, కరుణ, దేవేందర్ రావు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- గోదావరిఖని

వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 8వ కాలనీ న్యూమారేడుపాక శ్రీసర్వతి విద్యాయం పాఠశాలలో 1997-98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యనారాయణలను శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కలవేణి లక్ష్మణ్, సదానందం, కుమారస్వామి, మెండె నాగరాజు, ఓదెలు పాల్గొన్నారు.



ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాటు పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఓట్ల లెక్కింపు కేంద్రంలోని పనులను వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. ఆదివారం నూకపల్లిలోని వీఆర్కె కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రంలో చేపడుతున్న పనులను రిటర్నింగ్ అధికారులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. ఈ నెల 28 లోగా పనులను పూర్తి చేయా లన్నారు. ఏజెంట్లకు, అధికారులకు ఏర్పాటు చేసిన క్యూలైన్లు తెలుపుతూ బోర్డ్‌లను ఏర్పాటు చేయాల న్నారు. ఓట్ల లెక్కింపు కోసం టేబుళ్లను సక్రమంగా అమర్చాలన్నారు. కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి లెక్కింపు కేంద్రాల్లోని గదులను పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, రిట ర్నింగ్ అధికారులు దివాకర, నరసింహ మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్న 1145 మంది



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లాలో 80 ఏండ్లుపై బడిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగిం చుకు న్నారు. ఎన్నికల సంఘం మొదటి సారిగా వృద్ధులు, వికలాంగులకు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించు కునేలా అవకాశం ఇచ్చింది. జిల్లాలో 1145 మంది ఓటు వేశారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్‌కుమార్ తెలిపారు. జగిత్యాల నియోజక వర్గంలో 468 మంది, ధర్మపురి నియోజకవర్గంలో 303 మంది, కోరుట్ల నియోజకవర్గంలో 303 మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. ఈ నెల 30న సైతం మిగత వారు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, పి.హన్మంత్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్‌రావు, సత్యనా రాయణ, మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, సయ్యద్ యూసుఫ్ బి.రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

యువత బీఆర్ఎస్‌వైపే..



నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గంలో యువత బీఆర్ఎస్‌వైపే ఉన్నారని యువజన మండల అధ్యక్షుడు నత్తి రాజుకుమార్ అన్నారు. నియోజ కవర్గంలోని కోరుట్లలో యువత కోసం కంపెనీ పెట్టి ఉపాధి కల్పించిన డాక్టర్ సంజయ్‌కి పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఉప్పులేటీ నరేష్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జగిత్యాల మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మాజ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల కళాశాల ఎదుట ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళల ర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ సిల్వర్ మెడల్స్ బహుమతులను నరేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చందు, మహేందర్, అజయ్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

వాకర్ అసోసియేషన్ సభ్యులను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణ ఎస్.కే.ఎస్ఆర్ వాకర్ అసోసి యేషన్ సభ్యులను బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కలిసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోట మల్లీకార్జున్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
10
పెద్దపల్లి
సోమవారం | నవంబర్ 27,2023 | www.navatelangana.com

సెంటిమెంటే.. గెలుపుబాట..

గోదావరి తీర ప్రాంతమైన రామగుండం నియోజకవర్గం ఎన్నో ఉద్యమాలు, విప్లవ సంఘాలు, కార్మిక, కర్షక సంఘాలకు పురిటి గడ్డ. అంత ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాంత ప్రజలు అధిక చైతన్యవంతులు. దీంతో ఈ ఓటర్లది ఒక ప్రత్యేక శైలిగా ముద్ర పడింది. ఒక్కసారి వారు తమ మైండ్‌లో ఒక నాయకుడిని ఫిక్స్ అయితే పార్టీలకు సంబంధం లేకుండా గెలిపించే దాక పట్టుబట్టి తీరుతారు. అదేవిధంగా తప్పు చేసిన నాయకుడిని వెంబడించి మరీ ఓడించే దాకా ఊరుకోరు. అయ్యో పాపం.. ఒక్కసారి చాన్స్ ఇద్దాం.. అని ఈ ప్రజలు అనుకుంటే ఆ అభ్యర్థికి నీళ్లు తాగినంత సులువుగా విజయాన్ని తెచ్చి పెడతారు. నియోజకవర్గం పుట్టింది మొదలు ఇదే విధానం కొనసాగుతూ సెంటిమెంటే విజయం సాధిస్తోంది. రామగుండం ఏర్పడడానికి ముందు మేడారం నియోజకవర్గంలో భాగంగా ఉన్నప్పుడు మాలం మల్లేశంను కూడా ఈ ప్రాంత ప్రజలు సానుభూతితో రెండో సారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు. అనంతరం సోమారపు సత్యనారాయణ, ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సానుభూతి ఓట్లతోనే గెలిచారు. అయితే ఇప్పుడు ఈ సానుభూతి ఎవరికో అనే చర్చ జరుగుతోంది.

● కోల్‌సిటీ, నవతెలంగాణ:

- పార్టీల కన్నా సానుభూతికే ప్రాధాన్యం
- 2009 నుంచి ఇదే తీరు
- రామగుండం ఓటర్ల ప్రత్యేక శైలి
- మైండ్‌లో ఫిక్స్ అయితే ఎన్నికునే వరకు ఒకే ధోరణి
- ఈ సారి సింపథి ఎవరికో

కార్మికులే నిర్ణేతలు..
నియోజకవర్గంలో ఉన్న ఓట్లలో 80 శాతం అర్బన్ ప్రాంతాలైన రామగుండం, గోదావరిఖనిలో ఉండగా మిగితావి అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో ఉన్న గ్రామీణ ఓట్లు. దీంతో ఇక్కడి అభ్యర్థి గెలుపులో అర్బన్ ఓట్లు కీలకంగా మారాయి. వాటిలో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల ఓట్లు ప్రధానంగా మారాయి. దీనికి తోడు ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, కేశోరామ్ సిమెంట్ కంపెనీ, ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు కూడా అర్బన్ ప్రాంతంలో ఉన్నారు. ఈ ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపితే వారిదే విజయం కావడంతో ఇప్పటికే నాయకులు కార్మికులను ఓట్లు అడిగేందుకు క్యూ కడుతున్నారు.

బరిలో 23 మంది అభ్యర్థులు..
రామగుండంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పాటు మొత్తం 23 మంది అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్ నుంచి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, బీజేపీ నుంచి పాలకుర్తి కందుల సంధ్యారాణి బరిలో ఉన్నారు. మాజీ మున్సిపల్ ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉండి ప్రధాన పార్టీల అభ్యర్థులతో పోటీ పడుతున్నారు.

సెంటిమెంట్ వర్కవుట్..
2009లో నియోజకవర్గం ఏర్పడినప్పుడు మొదటిసారి స్వంతంత్ర అభ్యర్థిగా సోమారపు సత్యనారాయణ బరిలో నిలిచి గతంలో తాను మున్సిపల్ చైర్మన్‌గా చేసిన అభివృద్ధితో పాటు వ్యక్తిగతంగా ఇక్కడి ప్రజల ఆదరణతో విజయం సాధించారు. 2014 రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ తెచ్చిన పార్టీ అనే సానుభూతితో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఆయన రెండోసారి గెలుపొందారు. 2018లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేయగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కోరుకంటి చందర్‌పై ఓడిపోయారు. చందర్ గెలుపునకు కూడా ప్రధాన కారణం ప్రజల సానుభూతే.

ప్రధాన పోటీదారులు..

కోరుకంటి చందర్ (బీఆర్ఎస్)



అనుకూలతలు..
అధికార పార్టీలో ఉండడం. ప్రభుత్వ లబ్ధిదారుల ఓట్లు సుమారు 56 వేలు ఉండడం. స్టార్ క్యాంపెయినర్లు కేసీఆర్, కేటీఆర్ ప్రచారం. నియోజకవర్గంలో తన సామాజిక వర్గ ఓటర్లు అధిక సంఖ్యలో ఉండడం.

ప్రతికూలతలు..
సింగరేణి కార్మికుల హామీలు నెరవేరకపోవడం, ఆర్ఎఫ్‌సీఎల్ ఉద్యోగాల కుంభకోణంలో ఆరోపణలు, రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల్లో ఆలస్యం. సాగుకు అందని ఎల్లంపల్లి జలాలు, బూడిద, వరద ముంపు సమస్యలు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకత.

మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్(కాంగ్రెస్)



అనుకూలతలు..
ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, రాష్ట్రమంతా కాంగ్రెస్ అనుకూల పవనాలు, గత రెండు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సాను భూతి, ఎక్కడ ఉన్నా ప్రజలకు విద్యా, వైద్య సేవల్లో అండగా ఉండడం, ప్రజాసమస్యలపై పోరాటం. ఇంటి నిర్మాణాల సాయం, యూత్ ఫాలోయింగ్.

ప్రతికూలతలు..
కలసిరాని సీనియర్ నాయకులు, ఐదేళ్లుగా నియోజకవర్గానికి పరిమితమైనా స్థానికంగా ఉండడం లేదన్న ఆరోపణలు, సామాజిక ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండడం.

కందుల సంధ్యారాణి (బీజేపీ)



అనుకూలతలు..
కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీ నుంచి టికెట్ రావడం. గతంలో సర్పంచ్, జడ్పీటీసీగా చేసిన అనుభవం. నియోజక వర్గంలో మహిళా ఓటర్లు దాదాపుగా పురుషులకు సమానంగా ఉండడం. సామాజికవర్గ ఓట్లు 4 వేలకు పైగా ఉండడం. ఎస్సీ వర్గీకరణ హామీ.

ప్రతికూలతలు..
బీజేపీ సంఘాల నాయకులంతా కలిసిరాకపోవడం, కొద్ది రోజుల క్రితమే పార్టీలోకి రావడం. పార్టీ అధినాయకులతో సంబంధాలు లేకపోవడం. మైనార్టీల ఓట్లు అధికంగా ఉండడం. బీఆర్ఎస్ నుంచి ఆమె వైపురాని క్యాడర్.

సోమారపు సత్యనారాయణ
(ఇండిపెండెంట్ అభ్యర్థి)



అనుకూలతలు..
వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉండడం. ఆర్టీసీ, మున్సిపల్ చైర్మన్‌గా చేసిన అనుభవం. ఆర్ఎఫ్‌సీఎల్ ఇంజనీర్‌గా, విద్యావంతుడిగా మంచి పేరు. గతంలో రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి చేసిన కృషి

ప్రతికూలతలు..
బీజేపీలో చేరి మైనార్టీ ఓట్లకు దూరం కావడం, పార్టీ నుంచి బయటకు వచ్చి ఆ కేడర్‌కు దూరకావడం. ఈ తరం యువతకు పరిచయం లేకపోవడం. ఎమ్మెల్యేగా ఉన్న క్రమంలో గ్రూపు రాజకీయాల కారణంగా శ్రేణుల దూరం.

ఓటర్లు ..
నియోజకవర్గంలో మొత్తం 2,21,232 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1,11,402 కాగా 1,09,805 మహిళా ఓటర్లు. ఇతర ఓట్లు 25 ఉన్నాయి.
సింగరేణి కార్మికులు 9,351, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు 12,389.
ఎన్టీపీసీ ఉద్యోగులు 780, ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులు 4,000 ఓటర్లున్నారు.

దాసరి మనోహర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించండి

నవ తెలంగాణ- సుల్తానాబాద్ రూరల్


హమాలీ కార్మికులతో బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని మూడోసారి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాల రామారావు, బీఆర్ఎస్ యువనాయకులు పురం రమణ, నారాయణపూర్ ఉప సర్పంచ్ రామారావు, హమాలీ కార్మికులను కోరారు. సుల్తానాబాద్ మండలంలోని హనుమాన్లపల్లి గ్రామంలో గల అంజన్న రా రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి దాసరిని గెలిపించాలని కార్మికులను కోరారు.

కరెంట్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-జూలపల్లి



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన దాడి లక్ష్మీ (55)శనివారం రాత్రి 8 గంటల సమయంలో తన పాత ఇంట్లోకి వెళ్లి ఇల్లును శుద్ధి చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయిందని మృతురాలు భర్త దాడి రాజయ్య పోలీసులకు తెలిపారు. భర్త రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

కేంద్ర సాయుధ బలగాలతో కవాతు

నవతెలంగాణ-జూలపల్లి



జూలపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతం నుంచి పోలీస్ స్టేషన్ వరకు కేంద్ర సాయిధ బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ఓటరు భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. వారి వెంట సుల్తానాబాద్ సీఐ జగదీష్ సుల్తానాబాద్ ఎస్సై మహేందర్, వినీత, జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మంథని


ప్రచార నిర్వహిస్తున్న గౌడ సంఘం నాయకులు

మంథని నియోజకవర్గంలోని కాటారంలోని పలు గ్రామాల్లో మంథని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గౌడ సంఘం కుల పెద్దలను, ఎస్సీ,ఎస్టీ నాయకులను స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి పుట్ట మధును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి బి. రాజన్న,మంథని గౌడసంఘం అధ్యక్షుడు మాచిడి సత్యనారాయణ గౌడ్, రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ మాచిడి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:


ప్రచారం నిర్వహిస్తున్న బాదే అంజలిదేవి

బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్న వారందరూ ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాల లబ్ది పొందుతున్న వారే అని 18వ డివిజన్ కార్పొరేటర్ బాదే అంజలిదేవి అన్నారు.ఆదివారం 18వ డివిజన్‌లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చేసే నాయకులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్,కొంద్రస్టాలిన్ గౌడ్,దాసరి సుశీల,మడ్క సంపత్, మబ్బు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ముత్తారం:



ముత్తారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన 30 మంది మహిళా సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ముత్తారం మండల మాజీ జడ్పీటీసీలు చొప్పరి సదానందం, నాగినేని జగన్ మోహన్ రావు, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం తూటి రజిత మాజీ సర్పంచ్ తాటిపాముల వాకులా రాణి శంకర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వెజిటేబుల్ మార్కెట్‌లో సోమారపు ప్రచారం



నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లోని హోల్ సేల్ చికెన్ అండ్ మటన్, కూరగాయల మార్కెట్ హమాలీ సంఘంలో రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని కలుస్తూ వజ్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, ములుగురి వీరయ్య, పిడుగు కృష్ణ ,రవి నాయక్, జనగామ రాయలింగు, సురేష్ పటేల్, సునీల్ కుమార్, అరవింద్ యాదవ్, కిషోర్, రాకేష్, తాజుద్దీన్, శ్యామ్ రాజ్, తదితరులున్నారు.

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మితే మోసపోతారు



నవతెలంగాణ-ముత్తారం:
కాంగ్రెస్ మాయ మాటలు నమ్మితే మోసపోతారని, కేవలం ప్రజలను ఎన్నికల్లో మభ్య పెట్టేందుకే కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రకటించిందనని ముత్తారం వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు అన్నారు. సోమవారం ముత్తారం మండల కేంద్రంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలని, మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అలువోజు రవీందర్, చల్ల సమ్మయ్యతో పాటు సీనియర్ కార్యకర్తలు, మహిళలున్నారు.